# 41. (111)

"తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టువాని కంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేదు" యోహాను 15:13

పల్లవి: ఓ యేసు నీ ప్రేమ ఎంతో మహనీయము ఆకాశ తార పర్వత సముద్రములకన్న గొప్పది

1. అగమ్య ఆనందమే – హృదయము నిండెను ప్రభుని కార్యములు గంభీరమైనవి
   ప్రతి ఉదయ సాయంత్రములు స్తుతికి యోగ్యములు ॥ఓ యేసు॥
2. సంకట సమయములో – సాగలేకున్నాము దయచూపు నా మీద అని నేను మొరపెట్టగా
   వింటినంటివి నా మొరకు ముందే తోడనుందునంటివి ॥ఓ॥
3. మరణాంధ కారంపులోయ నే సంచరించిన నిరంతరమేసు నాదు కాపరియై
   కరమునిచ్చి నన్ను గాయుచు నడుపు కరుణగల ప్రభువు ॥ఓ॥
4. కొదువ లెన్నియున్న భయపడను నేనెపుడు పచ్చిక బయలులో పరుండ జేయును
   భోజన జలములతో తృప్తిపరచుచు నాతో నుండునేసు ॥ఓ॥
5. దేవుని గృహములో సదా స్తుతించెదను సంపూర్ణ హృదయముతో సదా భజించెదను
   స్తుతి ప్రశంసలకు యోగ్యుడేసు హల్లెలూయ ఆమెన్ ॥ఓ॥